నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
ఆదివారం 06 ఆగస్టు 2023

మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

• బోధన్ ఆర్డీవోకు సీఆర్పీలు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-బోధన్‌టౌన్



తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు తమకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని కోరుతూ స్థానిక బోధన్ ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌కు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు, సీఆర్పీలు విజయ్ బాబు, యౌసఫ్, విజయ, హేమబిందు, స్వప్న, నగేష్, కోఆర్డినేటర్, మెసెంజర్ మతీన్, కేజీబీవీ ఉద్యోగులు సంగీత, శృతి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పట్ల వివక్ష తగదు

• ప్రభుత్వోద్యోగులుగా గుర్తిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి
• సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్



నవతెలంగాణ-బోధన్

గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల వేతనాలు పెంచి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. శనివారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో గ్రామ పంచాయతీ కార్మికులతో భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించి ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

వివరాలు మెయిన్‌లో..

నెలరోజులైనా స్పందించరా..?

మద్నూర్‌లో సెల్‌టవర్ ఎక్కి జీపీ కార్మికుల ఆందోళన

• పిట్లంలో ప్రయివేట్ కూలీలను అడ్డుకున్న పారిశుధ్య కార్మికులు • 31వ రోజుకు చేరిన జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-విలేకరుల బృందం

గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నెలరోజులు గడిచినప్పటికీ ప్రభుత్వం తమ సమస్యల పట్ల స్పందించడం లేదని జీపీ కార్మికులు వాపోతున్నారు. సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు.



మద్నూర్‌లో సెల్‌టవర్ ఎక్కి జీపీ కార్మికుల నిరసన

మద్నూర్ : జీపీ కార్మికులు తమ నిరవధిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో గల సెల్ఫోన్ టవర్‌ను ఎక్కి ఆందోళన చేశారు. అనంతరం మద్నూర్ గ్రామ సర్పంచ్‌కు, మండల పంచాయతీ అధికారి వెంకట నరసయ్యకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. తమకు న్యాయం చేకూరేలా ప్రభుత్వానికి నివేదిక అందించి వెంటనే పరిష్కరించాలని కోరారు. కాగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఒక్క ఉద్యోగి కి న్యాయం చేకూరే విధంగా అన్ని రంగాల కార్మికులకు క్రమబద్ధీకరణ చేసే యోచనలో ముందుకు సాగుతున్నారని, జీపీ కార్మికులు దిగులు చెందవద్దని సింగిల్ విండో మాజీ చైర్మన్ పాకల వార్ విజయ్ సూచించారు. కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పిట్లం : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య పనుల నిర్వహణకు సన్నద్ధమైన ప్రయివేటు కూలీలను సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులు మూకుమ్మడిగా శనివారం అడ్డుకున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గల ఆర్అండ్‌బీ రోడ్డుపై కార్మికులు చేపట్టిన సమ్మె 31వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ 'ఏళ్ల తరబడి చాలీచాలని వేతనంతో కాలమెల్ల దీస్తున్న తమకు ప్రభుత్వం నిరంకుశ ధోరణి అవలంబిస్తుంటే ప్రైవేటు కూలీలైన మీరు మా పొట్ట గొట్టే ప్రయత్నాలు మానుకోవాలని, మీరు సైతం మాకు మద్దతు ఇవ్వాల్సింది పోయి మా పనులను నిర్వహించటానికి ఎలా ఒప్పుకున్నారు'. అని నిలదీశారు. ప్రభుత్వం ఇతరాత్ర డిపార్ట్మెంట్ వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ తమ పట్ల వివక్ష చూపుతోందన్నారు. ఇదే ధోరణి అవలంబిస్తే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

రెంజల్ : కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. గత 31 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ పారిశుధ్య కార్మికులను పట్టించుకోవడం లేదని వారన్నారు. మూడు నెలల జీతాలను వెంటనే ఇప్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.



పిట్లంలో ప్రయివేటు కార్మికుల అడ్డగింత



రెంజల్‌లో కొనసాగుతున్న సమ్మె



పెద్ద గుంతలుగా దూపల్లి నుంచి దండిగుట్ట వెళ్లే రోడ్డు



ప్రమాదకరంగా బోర్గాం రోడ్డు

గుంతల రోడ్లు..

• ప్రయాణానికి తిప్పలు • రోడ్డు బాగుచేయాలని వేడుకోలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వాన్నంగా మారాయి. గుంతలమయంగా మారడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి రోడ్లను బాగుచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మండలంలోని దూపల్లి గేట్ నుంచి దండిగుట్ట గ్రామాల మధ్యలో గల రోడ్డు గుంతల మయం కావడంతో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. ఈ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పలుమార్లు రోడ్డు భవనాల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోకపోవడం శోచనీయం. ఈ రోడ్డుపై నుంచి వెళ్లడానికి వాహనదారులు జంకుతున్నారు. ఆటోలు నడిపేవారు బైపాస్ రోడ్డు గుండా వెళ్లడంతో గండిగుట్ట, వీరన్నగుట్ట గ్రామస్తులకు నానా ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత శాఖ వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులను చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రమాదాలకు నిలయంగా బోర్గం రోడ్డు..

మండలంలోని బోర్గం చెరువు కట్ట సమీపంలో మూల మలుపు వద్ద ఆర్అండ్‌బీ రోడ్డు ధ్వంసం కావడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. గతంలో ఈ ప్రాంతం వద్ద రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. ఇటీవల యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కార్తిక యాదవ్ సైతం ప్రమాదానికి గురై తృటిలో తప్పించుకున్నారు. వర్షాకాలం చెరువు పూర్తిగా నిండిపోవడంతో ఈ రోడ్డుపై నుంచి నీరు వెళ్లి గుంతలుగా మారుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులను చేపట్టాలని స్థానిక మండల ప్రజలు కోరుతున్నారు.

'కండ్ల కలక'పై కలతవద్దు

• హెల్త్ సూపర్ వైజర్ యశోద

నవతెలంగాణ-పిట్లం

కండ్ల కలకపై కలత చెందవద్దని హెల్త్ సూపర్‌వైజర్ యశోద సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతిగృహాలలోని 128 మంది విద్యార్థులకు హెల్త్ చెకప్ నిర్వహించగా ఇద్దరికీ కండ్ల కలక వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించామని, వారికి కంటి మాత్రలు, ఐ డ్రాప్స్ అందజేసి ఐసోలేషన్లో ఉండాలని సూచించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కండ్లకలక జబ్బులు విపరీతంగా ప్రబలుతున్నాయన్నారు. కండ్లలో కింది రెప్ప భాగంలో ఎర్రబడడం 24 గంటల్లో కన్నంత ఎర్రబడి నీరుగారడం, గరగరావడం లక్షణాలు ఉంటాయని తెలిపారు. అయినప్పటికీ ఈ జబ్బు తానంతట అదే తగ్గుముఖం పడుతుందని, భయపడవలసిన అవసరం లేదన్నారు. కొందరు ఈ జబ్బు గురించి భయపెడుతున్నారని అలాంటి వదంతులు నమ్మవద్దని తెలిపారు. వేపకాయ, వేరే కంపెనీ మెడిసిన్ వాడకుండా కంటి డాక్టర్‌ను సంప్రదించి మందులు వాడాలని సూచించారు. వసతి గృహాలలో పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై హాస్టల్ సిబ్బంది మెలకువతో ఉండాలని ఆమె సూచించారు.



వైద్య శిబిరంలో విద్యార్థులకు పరీక్షలు

కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ విజయ్ కుమార్, యంఎల్‌ఎచ్‌పీ హరి, ఎస్సీ, ఎస్టీ హాస్టల్ వార్డెన్స్ రాజేందర్, శాంతి, ఆశ కామేశ్వరి పాల్గొన్నారు.

కాయితీ లంబాడీలను గిరిజనులుగా గుర్తించాలి

• అసెంబ్లీలో ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్



ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అధిక శాతం కాయితి లంబాడీలు ఉన్నారని వారిని గిరిజనులకు గుర్తించి వారికి పోడు పట్టాలు ఇవ్వాలని ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్ శనివారం జరిగిన అసెంబ్లీలో ప్రభుత్వానికి విన్నపించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి, లింగంపేట్ మండలాలతో పాటు ఇతర మండలాల్లో కాయితీ లంబాడీలు జనజీవనం కొనసాగిస్తున్నారన్నారు. వారిని వెంటనే ఎస్టీ జాబితాలో చేర్పించాలన్నారు. ప్రభుత్వం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పోడుపట్టాలివ్వాలని ఆయన అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఇటీవల ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేసిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం కాయితి లంబాడీలకు ఎస్టీ జాబితాలో చేర్చి వారికి పోడుపట్టాలివ్వాలని కోరారు. దీంతో అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు.

కాయితీ లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలి

• పోడు భూములకు పట్టాలివ్వాలి
• ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి
• రహదారిపై రాస్తారోకో

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



రాస్తారోకో నిర్వహిస్తున్న కాయితీ లంబాడీలు

కాయితీ లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని కాయితీ లంబాడీలు బేగంపూర్ చౌరస్తా వద్ద 161వ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం గిరిజనులకు మాత్రమే పోడు భూములకు పట్టాలిచ్చిందని, తాము కూడా ఎన్నో సంవత్సరాలుగా పోడు భూములను నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటున్నామని ఈ భూములకు కూడా ప్రభుత్వం పోడుపట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. దీంతో పాటుగానే ప్రత్యేక లంబడీల బోర్డు ఏర్పాటు చేసి బీసీల నుంచి తమను ఎస్టీలోకి కలపాలన్నారు. అంతే కాకుండా 2015లో ముఖ్యమంత్రి కేసీఆర్ కాయితీ లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తాని చెప్పారని, 9 సంవత్సరాలు గడుస్తున్నా అది ఇప్పటి వరకు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాస్తారోకోతో ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై కోనారెడ్డి అక్కడికి వచ్చి నచ్చుజెప్పే ప్రయత్నం చేశారు. దీంతో రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చంద్ర బాగా, సర్పంచ్ నానక్‌సింగ్, యూత్ మండలాధ్యక్షుడు రాజేందర్, ఉపాధ్యక్షులు నరేశ్, డా.గంగాసింగ్, నాయకులు బన్సీలాల్, సజన్‌లాల్, సతల్‌నాయక్, సభలే చందర్, జైత్రమ్, టక్కర్ నాయక్, ప్రతాప్ సింగ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హెూంగార్డ్స్‌ను రెగ్యులరైజ్ చేయాలి

• జిల్లా ప్రధాన న్యాయమూర్తికి వినతి



జిల్లా ప్రధాన న్యాయమూర్తికి వినతినిస్తున్న హోంగార్డులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణలో పనిచేస్తున్న హెూంగార్డ్స్ అందరినీ రెగ్యులర్ చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తికి హెూంగార్డులు శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హెూంగార్డ్స్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెూంగార్డ్స్ ఎదుర్కొన్న దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నామని తెలిపారు. హెూంగార్డ్స్ సేవలను గుర్తించి తమకు గౌరవ వేతనాన్ని పెంచిన ఘనత కేవలం తెలంగాణ ప్రభుత్వానిదేనని, కానీ కేవలం గౌరవ వేతన పెంపు మాత్రమే సరిపోదని తెలిపారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

తాడ్వాయి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బి.సిద్దార్థ రెండు రోజుల క్రితం కరెంట్ షాక్ తగలగడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలుడిని అత్యవసర శస్త్ర చికిత్స కొరకు అర్ధరాత్రి 12:30 గంటలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ని సంప్రదించగా వెంటనే స్పందించి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో డాక్టర్లతో మాట్లాడి చేర్పించారు. శనివారం ఆసుపత్రికి వెళ్లి ఆ బాలుడిని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పేషంట్ తల్లిదండ్రులలో మాట్లాడి బాలుడు త్వరలోనే కొలుకుంటాడని ధైర్యం చెప్పారు. ఆ పేద కుటుంబానికి అండగా తనున్నానని ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలని కోరారు. అదే గ్రామానికి చెందిన ముస్కు నారాయణరెడ్డికి హృదయ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని వెంటనే శస్త్రచికిత్స చేయాల్సిందిగా డాక్టర్ సూచనల మెరకు ఎమ్మెల్యే జాజాల సురేందర్ గాంధీ ఆసుపత్రిలో చేర్పించి శనివారం పేషెంట్‌ని కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. నాగిరెడ్డిపేట్ మండలం మాల్తుమ్మెద గ్రామానికి చెందిన బోయిని సత్తెమ్మకు తలలో రక్తం గడ్డకట్టడంతో వెంటనే శస్త్ర చికిత్స చేయాలని డాక్టర్ల సూచన మేరకు శుక్రవారం రాత్రి గాంధీ ఆసుపత్రిలో చేర్పించి శనివారం పరామర్శించారు. గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి పేషంట్‌ను ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

వైస్ ఎంపీపీ అవిశ్వాసంపై హైకోర్టు స్టే

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల వైస్ ఎంపీపీ నర్సింహులుపై మండల ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాసంపై హైకోర్టు స్టే విధించినట్లు వైస్ ఎంపీపీ నర్సింహులు తెలిపారు. దీనికి సబంధించిన ప్రతి కాపీలను ఆర్డీఓ కార్యాలయానికి అందచేసినట్లు తెలిపారు. ఎల్లారెడ్డి మండలానికి చెందిన బీఆర్ఎస్ ఎంపీటీసీలు వైస్ ఎంపీపీ నర్సింహులుపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయితే తనపై పెట్టినా అవిశ్వాస తీర్మానంపై హైకోర్టు ను ఆశ్రయించగా ఈ నెల 7న నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

నిజాంషుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించాలి

నవతెలంగాణ-బోధన్‌టౌన్



నిజాంషుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించాలని కార్మికుల డిమాండ్ చేశారు. బోధన్ పట్టణంలోని నిజాంషుగర్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు రిలే నిరాహార దీక్షను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఫ్యాక్టరీని ప్రభుత్వ ఆధీనంలో నడపాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులకు కాంగ్రెస్, శివసేన పార్టీ నేతలు మద్దతు తెలిపారు. ఈ దీక్షలో కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

రెగ్యులరైజేషన్ చేసేవరకూ ఆందోళన

నవతెలంగాణ-భిక్కనూర్

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ తమను రెగ్యులర్ చేయాలని, తమను రెగ్యులర్ చేసే వరకు ఆందోళనను ఆపబోమని స్పష్టం చేశారు. తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నారాయణ గుప్తా మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ యాలాద్రి, డాక్టర్ నరసయ్య, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సునీత, డాక్టర్ నిరంజన్ శర్మ, డాక్టర్ సరిత, శ్రీకాంత్, శ్రీమాతా, దిలీప్ తదితరులున్నారు.

సిర్పూర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షునిగా ఖాదీర్ సబ్ నియామకం

నవతెలంగాణ-మద్నూర్

డోంగ్లి మండలంలోని సిర్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఖాదీర్ సాబ్ ఎంపికయ్యారు. గ్రామ కమిటీల నియామకంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గంగారం పటేల్ సిర్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఖాదీర్ సాబ్‌ను నియమించినట్లు తెలిపారు., ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షులు ఖదీర్ సబ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలంగా ముందుకు సాగుతుందని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డోంగ్లి మండలం కాంగ్రెస్ పార్టీ సత్తా ఏమిటో చూపిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్‌ను బీజేపీ మండలాధ్యక్షులు జక్సాని దత్తు రాములు ఆధ్వర్యంలో మండల కమిటీ కార్యకర్తలు శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. లింగంపేట్‌లో పనిచేసిన ఎస్సై శంకర్ బదిలీపై సిద్దిపేట జిల్లాకు వెళ్లడంతో ఆయన స్థానంలో సిరిసిల్ల జిల్లాలో ఎస్సైగా విధులు నిర్వహించిన ప్రభాకర్ లింగంపేట్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వడ్ల రామచందర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొల్లారం సాయిలు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఉదేష్ కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాజారాం తదితరులు పాల్గొన్నారు.

11 మంది పేకాటరాయుళ్ల పట్టివేత

• కేసు నమోదు • సీఐ రామన్

నవతెలంగాణ-గాంధారి

11మంది పేకాట రాయుళ్లను పట్టుకుని వారి వద్ద నుంచి రూ. 52,770 నగదు, ఆరు మోటార్ సైకిళ్లు, 10 మొబైల్ ఫోన్ల స్వాధీనం చేసుకున్నట్టు సీఐ రామన్ శనివారం తెలిపారు. శుక్రవారం రాత్రి తిప్పారం గ్రామ శివారులోని వాగు వద్ద పేకాట ఆడుతున్న సమాచారం రావడంతో సదాశివనగర్ సీఐ రామన్, కామారెడ్డి ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 11 మందిని పట్టుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు వివరించారు. మండలంలో ఎక్కడైనా, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 ద్వారా గానీ, 8712686165 నెంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బోధన్

మండలంలో సమగ్ర శిక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా పనిచేస్తున్న ఉద్యోగుల జేఏసీ కమిటీని బోధన్ ఎంఈఓ కార్యాలయంలో శనివారం ఎన్నుకున్నారు. మండల జేఏసీ కన్వీనర్‌గా బాబు (సీఆర్పీ), కోకన్వీనర్‌గా ఎల్.లక్ష్మణ్ (పీటీఐ), ప్రధాన కార్యదర్శిగా స్వప్న (సీఆర్పీ), కోశాధికారిగా యూసుఫ్ అలీ (సీఆర్పీ), సహాయ కార్యదర్శిగా సంగీత (సీఆర్పీ), కమిటీ సభ్యులుగా హిమబిందు కేజీబీవీ ప్రిన్సిపాల్, సంగీత, సుధారాణి, నగేష్, మానస, లత, ఇమామ్‌ను ఎన్నుకున్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత



నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని పెద్దవాగు తీర ప్రాంతాల నుండి అక్రమంగా అర్ధరాత్రి ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో జిల్లా మైనింగ్ అధికారులు దాడులు నిర్వహించి ఒక ఇసుక టిప్పర్ ని శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. పట్టుకున్న వాహనాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఉంచి మైనింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేస్తున్నట్లు మోర్తాడ్ పోలీసులు తెలిపారు.

ఎమ్మార్వోకు సన్మానం



నవతెలంగాణ- నవీపేట్

నూతనంగా తాహసిల్దార్గా బాధ్యతలు చేపట్టిన ధన్వల్ కు ఎంపీపీ సంగెం శ్రీనివాస్, ఎంపీటీసీలు శనివారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజాసేవకే ప్రాధాన్యత ఇచ్చి పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సతీష్, నాయకులు బుచ్చన్న, నవీన్ రాజ్ పాల్గొన్నారు.

వ్యాపారాలు చేస్తూ బతకాలి

- సెక్స్ వర్కర్లను ఆ ఊబిలో నుంచి బయట పడేద్దాం
- జిల్లాజడ్జి సునీత కుంచాల



మాట్లాడుతున్న కుంచాల సునీత

నవతెలంగాణ-కంఠేశ్వర్

సామాజిక, ఆర్థిక, పరిస్థితుల ప్రభావంతో సెక్స్ వర్కర్లుగా మారిన వారు ఆ వృత్తి నుండి మార్పు కోసం ప్రయత్నించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. న్యాయసేవా సంస్థ, స్నేహ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాకోర్టు ప్రాంగణంలోగల పిపి.గంగారెడ్డి మెమోరియల్ హాల్ లో "భారీ ప్రమాద సముదాయం న్యాయవాదం" అనే అంశంపై నిర్వహించిన సెమినార్ లో ఆమె ప్రధానోపన్యాసం చేశారు. చిన్న, చిన్న వ్యాపారాలు చేస్తు గౌరవప్రదంగా బతకాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం తోడ్పాటు తీసుకుకోవాలని, న్యాయసేవా సంస్థ తరపున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ఆమె తెలిపారు. సెక్స్ వర్కర్ల పిల్లల భవిష్యత్ కు చదువే కొలమానం కావాలని, ఆ దిశగా అడుగులు వేయాలని ఆమె పేర్కొన్నారు. సర్కారు బడులు హాస్టళ్లలో చేర్పించి పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవాలని ఉద్భోదించారు. న్యాయసేవ సంస్థ, ప్రభుత్వ ఆసుపత్రి ల ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని చెప్పారు. న్యాయవ్యవస్థకు, ప్రభుత్వ శాఖలకు స్వచ్ఛంద సంస్థల సహకారం చాలా అవసరమని, అందరం కలిసి సెక్స్ వర్కర్లను ఆ ఊబిలో నుండి బయట పడేద్దామని అన్నారు. అదనపు పోలీస్ కమిషనర్(లా అండ్ ఆర్డర్) జయరామ్ మాట్లాడుతూ.. సీజన్ కు తగ్గట్టుగా వ్యవసాయ ఉత్పత్తులు, పండ్ల, పూల వ్యాపారాలు చేసుకోవాలని అందుకు జిల్లా అధికార యంత్రాంగం సహకరిస్తుందని అన్నారు. నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. పోలీసుల నుండి ఇబ్బందులు ఉండవని కాని చిన్న పెట్టుబడి వ్యయంతో దీర్ఘకాలిక స్వయం ఉపాధికి అవకాశాలు దండిగా ఉన్నాయని తెలిపారు. సెమినార్లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ యెండల ప్రదీప్, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య ,న్యాయసేవ సంస్థ సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్, నిజామాబాద్ నగర సర్కిల్ ఇన్స్పెక్టర్ నరహరి తదితరులు పాల్గొన్నారు.

భేతి సాయిరెడ్డిని పరామర్శించిన యెండల

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని అభంగపట్నంలో బిజెపి సీనియర్ నాయకులు సాయి రెడ్డిని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ శనివారం పరామర్శించారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో ఆయనను పరామర్శించి వైద్య సూచనలిచ్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట వంశీ మోహన్, ఆదినాద్, పుట్ట శ్రీనివాస్ గౌడ్, ఆనంద్, మేక రామకృష్ణ, మహేష్ తదితరులు ఉన్నారు.

ఆర్డీవో, తహసిల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వినోద్ కుమార్, తహసిల్దార్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌ను మండలంలోని రేషన్ డీలర్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపినట్టు రూరల్ మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు మల్లెల గంగారాం తెలిపారు. కార్యక్రమంలో రూరల్ రేషన్ ప్రధాన కార్యదర్శి కామని నరేష్ క్యాషర్ సుద్దపల్లి సురేష్ ఉపాధ్యక్షులు అజీమ్, లింగమయ్య డీలర్లు పాల్గొన్నారు..

నవనాథపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో..

ఆర్డీఓ వినోద్ కుమార్, తహసిల్దార్ శ్రీకాంత్‌కు నవనాథపురం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు సాత్ పుతె శ్రీనివాస్, అధ్యక్షుడు డాక్టర్ సుంకరి గంగా మోహన్, ఉపాధ్యక్షుడు పార్థెం సంజీవ్, మాజీ అధ్యక్షుడు నరేందర్ శాలువా, పూలమాలలతో సన్మానం చేశారు. సొక్కాల తిరుపతి, ఇట్టడి మోహన్ రెడ్డి, విన్సెంట్, శ్రావణ్, మిరియాల వెంకటేష్ గుప్తా, వంశీ, గోజూరు మహిపాల్, షికారి శ్రీనివాస్, రాంపూర్ శ్రావణ్, బారడ్ గణేష్, వినోద్ కుమార్, లిక్కి శ్రావణ్ కుమార్, సురేష్ బాబు, దినేష్, మహేష్, గటడి అరుణ్ పాల్గొన్నారు.

భూ వివాదం ఇరువురికి గాయాలు

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని రావుట్ల గ్రామ పరిధిలోని మెట్టు తాండలో బావ, బామ్మర్దిలు మాట మాట పెరిగి భూమి అమ్మే విషయంలో ఇరువురు గాయపడ్డారు. సొంత తమ్మునికి విచారం చేయలేదని కక్షతో జరుపుల లింబారెడ్డి కర్రలతో దాడి చేసి మంగీలాల్, లింబాద్రిలను గాయపరిచాడని గ్రామస్తులు తెలిపారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో ప్రాథమిక చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం 108లో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

కేసీఆర్ రైతుల పక్షపాతి

- సహకార సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్



పాలాభిషేకం చేస్తున్న రైతులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షాపతని, ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేశారని ఖిల్లా డిచ్‌పల్లి సహకార సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్ అన్నారు. శనివారం ఖిల్లా డిచ్‌పల్లి సహకార సొసైటీలో కేసీఆర్, ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్ర పాటలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ గంగారాం, సిఈఓ కిషన్, అలయ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

యువతలో మార్పు రూరల్ నుంచే జరగాలి

నవతెలంగాణ-సిరికొండ

రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగుర వేయాలంటే ముందుగా యువతలో మార్పు రావాలని, అదీ రురల్ నుండే మొదలవ్వాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో సిరికొండ మండల యూత్ కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఎమ్మెల్యే సీట్లు సాధించి ముఖ్యమంత్రి పీఠం కైవసం చేసుకోవాలంటే యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అత్యధిక ఓట్లతో మెజార్టీ సాధిందించిన నియోజక వర్గాలలో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో రూరల్ ప్రెసిడెంట్ నరేష్, మండల ప్రెసిడెంట్ భూషణ్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ రమేష్, ఆసిఫ్, అఖిల్ యాదవ్, అజయ్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని కొండూరు గ్రామంలో పలువురిని శనివారం మాజీ ఎమ్మెల్సీ అర్కల నర్సారెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా వారికి అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. పందేన చిన్నారెడ్డి తల్లి , దొనకంటి గంగవ్వ , చల్ల చిన్నరాజరెడ్డి మేనత్త, మేడారపు హరిప్రసాద్ కుటుంబాలని పరామర్శిం చారు. వారి వెంట డీసీసీ అధికార ప్రతినిధి నర్సయ్య ,మండల అధ్యక్షులు బాకారం రవి , గర్గుల రాములు, బండారి నరేష్ , మగ్గిడీ రాంరెడ్డి , సదానంద్, మరియు ధర్పల్లీ మండల వైస్ ప్రెసిడెంట్ జానీ, ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-సిరికొండ



చెక్కు అందజేస్తున్న నాయకులు

మండల కేంద్రంలోని షేక్ సుమయ్య బేగం భర్త అతిక్‌కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 44 వేల రూపాయల చెక్కు శనివారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దువ్వూరి సంతోష్ రెడ్డి, జిల్లా రూరల్ జాగృతి కన్వీనర్ మల్లెల సాయిచరణ్, మైనారిటీ మండల అధ్యక్షులు గౌస్ బాషా, మాజీఅధ్యక్షులు మమ్మద్ అన్సార్, జాగృతి నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి



హైదరాబాద్ వెళ్లిన అంగన్‌వాడీ టీచర్లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంగన్వాడి సమస్యలపై చర్చించటానికి రాష్ట్ర కేంద్రంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగే సదస్సుకు జిల్లా నుండి అంగన్వాడీ కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లినట్టు అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటున్నా.. వారి సమస్యలను పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడంలేదన్నారు. సమస్యలపై చర్చించుకుని కార్యాచరణ రూపొందించు కోవటానికి రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నిజామాబాద్ జిల్లాలోని ఐదు ప్రాజెక్టుల నుండి అంగన్వాడీ నాయకులు తరలి వెళ్లారు. కనీస వేతనాలు అమలు చేయాలని, అంగన్వాడీ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు టీచర్లకు, మూడు లక్షల ఆయాలకు చెల్లించాలని పెన్షన్ సౌకర్యాన్ని అమలుచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చిత్తశుద్ధిగా ప్రయత్నం చేయడం లేదని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు కే దేవగంగు జిల్లా ప్రధాన కార్యదర్శి పి. స్వర్ణ కోశాధికారి చంద్రకళ, జిల్లా నాయకులు సూర్య కళ, శివరాజమ్మ, ఎలిజిబెత్, రాణి, పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మతు పనులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఇటీవల కుండ పోతగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బ తిని రాకపోకలకు అంతరాయం కలిగిన మంథని-పిప్రి రోడ్డు మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు. ఇరు గ్రామాల మధ్య ఉన్న వాగు పొంగడంతో రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ విషయం తెలిసి వెంటనే దెబ్బతిన్న రోడ్డును పరిశీలించిన పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి తక్షణమే మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెంటనే ఆర్ అండ్ బీ ఎస్ సీ, డీఈలతో మాట్లాడి పది కొత్త పైపులను కూడా తెప్పించారు. పది రోజుల తరువాత వరద కొంచెం తగ్గుముఖం పట్టడంతో శనివారం మరమ్మతు పనులు చేపట్టారు. మొరం పోసే పనులు సాగుతున్నాయి. కాగా గతంలోనే ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సీఎం కేసీఆర్ తో మాట్లాడి ఈ వాగుపై వంతెన నిర్మాణం కోసం రూ.2.30 కోట్లు మంజూరు చేయించి బ్రిడ్జ్ నిర్మాణ పనులు కూడా ప్రారంభించారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు రాకపోకలు ఆగిపోకుండా తాత్కాలిక రోడ్డు వేశారు. పనులను ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పై విమర్శలు చేస్తే ఊరుకోం..

ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని పలువురు ప్రజా ప్రతినిధులు వార్నింగ్ ఇచ్చారు. మంథని-పిప్రి గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు వచ్చి రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ జడ్పీటీసీ మెట్టు సంతోష్ , పిప్రి గ్రామ సర్పంచు ఆసపురం శ్రీనివాస్ రెడ్డి తదితరులు మీడియాతో మాట్లాడుతూ మంథని-పిప్రి రోడ్డు కొట్టుకుపోయినా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పట్టించుకోలేదని పనీపాట లేని కొన్ని పార్టీల నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వరద ఉధృతి తగ్గకుండా మరమ్మతు పనులు చేపట్టలేమన్న ఇంగిత జ్ఞానం కూడా ఆ పార్టీ నాయకులకు లేదని వారు మండిపడ్డారు.

లింగ వివక్షత లేకుండా చూడాలి

- తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ ఆకుల లలిత



మాట్లాడుతున్న ఆకుల లలిత

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

లింగ వివక్షత లేకుండా చూడాలని ఆడపిల్లలు ఇంటికి ఆనందమని తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆకుల లలిత అన్నారు. ప్రపంచ తల్లిపాల మహోత్సవాలను మండలంలోని నల్లగుట్ట తాండ గ్రామంలో మోహన్ నాయక్ చౌవాన్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. గర్భిణులకు సీమంతం చేశారు. అనంతరం ఆకుల లలితా మాట్లాడుతూ.. తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లి ఇవ్వాలన్నారు. అనంతర తల్లిపాలతోపాటు అనుబంధ పోషకాహారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం సభా ప్రాంగణంలో మండల మహిళా అధికారులకు సూపర్వైజర్లకు అంగన్వాడీ టీచర్లకు మండల ప్రజాప్రతినిధులకు మండల స్థాయి అధికారులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఫైనాన్షియల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కుంచల విమల రాజు, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సురం లక్ష్మి, జిల్లా మహిళా సంక్షేమ అధికారి రసూల్ బి, ఎంపీడీవో నటరాజ్, ఏపీఓ రవికుమార్, అంగన్వాడి సూపర్వైజర్ ఏస్తారు రాణి , ఏపీఎం రవీందర్ రెడ్డి , గ్రామ సెక్రెటరీ కిశోర్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

డాక్టర్ జలగం తిరుపతిరావుకు వైద్యరత్న అవార్డు



తిరుపతిరావును సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డాక్టర్ లను, వారు చేసే సేవ కార్యక్రమాలను, అందించే వైద్యం గుర్తించి హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో మదర్ ఇండియా ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర మొత్తంలో 12 మందికి ఎంపిక చేసి, వైద్యరత్న అవార్డు ను అందించారు. అందులో భాగంగానే నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో నుండి నిజామాబాద్ జిల్లాకు చెందిన డాక్టర్ జలగం తిరుపతిరావు ను గుర్తించి మండలి చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదుగా వైద్యరత్న అవార్డును అందించారు. వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ జలగం తిరుపతిరావు ను శనివారం నిజామాబాద్ నగరంలోని జెడ్పీ కార్యాలయం లో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎటిఎస్ శ్రీనివాస్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మణికేశ్వర రావు లు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇంక ఎన్నో పురస్కారాలు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కండ్లను కాపాడుకోవాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

మనిషి అవయవాలలో కళ్ళే చాలా ముఖ్యమని,వాటిని ఎల్లవేళలా కాపాడుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. కోర్టు ఆవరణలోని న్యాయసేవ సదన్‌లో శనివారం శ్రీ చష్మ ఆప్టికల్ సహకారంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు. వాతావరణ పరిస్థితులు, శారీరక రుగ్మతల మూలంగా తలెత్తే కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కంటి వైద్యుడు మనోజ్ కుమార్ పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. న్యాయసేవ సంస్థ సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి



ధర్నా చేస్తున్న రెండో ఏఎన్ఎంలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం, ఎన్నికల సందర్భంగా కేసీఆర్ తెలంగాణ వస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. 25 ఏండ్లుగాపనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయకుండా వీరి స్థానంలో ఎంపిహెచ్ డబ్ల్యు (ఎఫ్) రాత పరీక్షల ద్వారా తీసుకోవాలని ప్రయత్నించడం మానుకోవాలి అన్నారు. ఎంపీహెచ్ఏ పోస్టుల భర్తీకి విడుదల చేసిన నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వీరికి 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని మినిమం టైం స్కేల్ అమలు చేయాలని అన్నారు. లేకుంటే ఆందోళన తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి నర్సింగరావు, నాయకులు అనిల్, ప్రమీల, సంధ్యారాణి, స్వప్న, శ్రీలేఖ పాల్గొన్నారు.

ఏసీపీకి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ ఏసిపిగా పనిచేసిన ప్రభాకర్ రావ్ పదోన్నతిపై జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా వెళ్లినందుకు శుక్రవారం రాత్రి వీడ్కోలు కార్యక్రమం శ్రావణ్ గార్డెన్స్‌లో నిర్వహించారు. జిల్లా ఇంచార్జి పోలీస్ కమిషనర్ సిహెచ్. ప్రవీణ్ కుమార్, అదనపు పోలీస్ కమిషనర్ ఎస్. జయ్ రామ్, నిజామాబాదు, ఆర్మూర్, ట్రాఫిక్, బోధన్ ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

సఫాయి కార్మికులను పర్మినెంట్ చేస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటించాలి



నవీపేట్ : మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-సిరికొండ/నవీపేట్

ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సమ్మె శిబిరాన్ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భీంగల్ సబ్ డివిజన్ కార్యదర్శి వి.బాలయ్య, ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్ మార్క్స్ మాట్లాడుతూ...జేఏసీతో చర్చలు జరిపి, వారి డిమాండ్స్ ఆమోదించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు భూమేష్, పిట్ల ఎల్లయ్య, కృష్ణ, గంగారెడ్డి, రాజు, రాజన్న, బొర్రన్న పాల్గొన్నారు.

నవీపేట్ :సఫాయి కార్మికులను పర్మినెంట్ చేస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ శనివారం డిమాండ్ చేశారు. సఫాయి సిబ్బంది 31 వ రోజు సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం డిప్యూటీ తాహసిల్దారు సవైసింగ్ కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో లక్క గంగారం, ఆంజనేయులు, నరేష్, నర్సారెడ్డి, సాయమ్మ లలిత తదితరులు ఉన్నారు.

మండల కేంద్రంలో 31 రోజులుగా చేస్తున్న సఫాయిల సమ్మెకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. . బీఆర్ఎస్ ప్రభుత్వం సమ్మె డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి, సుధాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సిరికొండలో..

నిరుపేదలకు సేవ చేయడమే నా ధ్యేయం

- తూము శరత్ రెడ్డి



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న తూము శరత్‌రెడ్డి

నవతెలంగాణ- నవీపేట్

నిరుపేదలకు సేవ చేయడమే తన ధ్యేయమని తూము శివమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తూము శరత్ రెడ్డి అన్నారు. మండలంలోని నాగేపూర్ గ్రామంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మగారైన శివమ్మ ట్రస్ట్ పేరుతో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు,ఆర్థిక సహకారం మరియు అంత్యక్రియలకు సైతం తనవంతుగా సహకారం అందిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో మరింత సహకారం అందించేందుకు ముందుంటానని అన్నారు. బోధన్ లో గత కొంతకాలంగా 5 రూపాయలకే భోజనం విజయవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప మహిపాల్, బోధన్ కౌన్సిలర్లు శ్రీకాంత్ గౌడ్, మీర్ వాజిద్ అలీ, సత్యనారాయణ పిట్ల మరియు ఇంద్రకరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం

- మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి

నవ తెలంగాణ- నవీపేట్

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు జన్నేపల్లి, సిరస్ పల్లి, లింగాపూర్, నిజాంపూర్, శఖాపూర్, నాలేశ్వర్ గ్రామాలలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులు, యువకులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దశాబ్ద కాలంలో బోధన్ నియోజకవర్గంలో చేసింది ఏమీ లేదని విమర్శించారు. భారీ వర్షాల కారణంగా నాలేశ్వర్ మాటు కాలువ తెగిపోయిందని, నష్టపోయిన ఇండ్లకు సైతం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని సూచించారు. నాలేశ్వర్ మాజీ సర్పంచ్ మగ్గరి నర్సింగ్ రావు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరారు. సిరస్‌పల్లిలో యంచ యువకులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు గడుగు గంగాధర్, తాహెర్ బిన్ హంధాన్, నగేష్ రెడ్డి, సుధాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

న్యాయమే గెలిచింది

- బిజెపి ఎత్తులు చిత్తయ్యాయి : ఎన్ఎస్‌యూఐ

నవతెలంగాణ-కంఠేశ్వర్

న్యాయమే గెలిచిందని, బిజెపి ఎత్తులు చిత్తయ్యాయి అని నిజామాబాద్ ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వరద బట్టు వేణు రాజు హర్షం వ్యక్తం చేశారు. పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి విధించిన రెండేళ్ల శిక్ష పై సుప్రీంకోర్టు స్టే విధించడం పట్ల నగరంలోని పులాంగ్ చౌరస్తా వద్ద ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా నాయకులు అష్రఫ్ నిఖిల్ రెడ్డి కిరణ్ శివ విద్యార్థులు పాల్గొన్నారు

ఓటర్ల జాబితాల వెరిఫికేషన్ శిక్షణకు సొప్పరి వినోద్, ఉమ్మాజి సురేశ్ ఎన్నిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ నియోజకవర్గం నుంచి ఓటర్ల జాబితా వెరిఫికేషన్ శిక్షణ కార్యక్రమానికి మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు వినోద్ ఎన్నికయ్యారు. జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఓటర్ల జాబితాల వెరిఫికేషన్ కోసం శిక్షణ ఈనెల 6న గాంధీభవన్, హైదరాబాద్‌లో నిర్వహిస్తారని తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి జక్రాన్‌పల్లికి చెందిన సొప్పరీ వినోద్, ఉమ్మాజీ సురేష్ న్యావనంది ఎన్నిక అయ్యారని చెప్పారు.

11న రైతు సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఈనెల 11న హైదరాబాదులో జరిగే రాష్ట్ర రైతు సదస్సును జయప్రదం చేయండి అని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య కోరారు. శనివారం నగరంలోని ద్వారక నగర్ ఐఎఫ్టియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతు ఉద్యమానికి ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలన్నీ విస్మరించి మోసం చేసిన కేంద్ర సర్కార్ కు వ్యతిరేకంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని రాష్ట్ర రైతు సదస్సును నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. సమావేశంలో అఖిల భారత రైతు కూలీసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు తడకల కృష్ణ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి బస్సీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కామారెడ్డి
ఆదివారం 06 ఆగస్టు 2023

బీఎస్పీ సమావేశం

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి పార్టీ కార్యాలయంలో శనివారం అసెంబ్లీ నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గడప గడపకు బీఎస్పీ.. సీఎంగా ఆర్‌ఎస్‌పీ ఓటు నమోదు కార్యక్రమంపై అంశాలపైన చర్చించారు. బహుజన్ సమాజ్ పార్టీని ఈ నియోజకవర్గంలో గెలిపించుటకు ఆర్‌ఎస్పీని సీఎంగా చేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గైని గంగాధర్, జిల్లా ఇన్చార్జ్ అతిథిగా పల్లికొండ నర్సయ్య, జిల్లా అధ్యక్షులు, సభాధ్యక్షులుగా సింగాడే పాండు వ్యవహరించారు. సమావేశంలో అసెంబ్లీ నాయకులు బర్ల రాములు, రామకృష్ణ, గోపాల్, బోధన్ పట్టణ నాయకులు సుభాష్, మండల పదాతికారులు యూసుఫ్, నాగభూషణం, కిరణ్‌కుమార్, భూమేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరించిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని మౌలన్‌ఖేడ్ గ్రామంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘాన్ని కమల ఐలన్న స్థాపించి 20సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో గ్రామంలో కార్మికులు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడి ఎన్నో విజయాలు సాధించినట్టు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షుడు సాయిలు, నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి బాలరాజు, రాములు, ప్రవీణ్, హనుమంతు, రమేష్, చంద్రశేఖర్, రాజు, శ్రీనివాస్, మైపాల్, మోహన్, సతీష్‌కుమార్, శ్రీనివాస్, కృష్ణయ్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే చిన్నారులకు శ్రేయస్కరం

● **తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన**

నవతెలంగాణ-విలేకరుల బృందం

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠమని, ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలను బిడ్డకు ఇవ్వాలని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

సదాశివనగర్ : అడ్లూరు ఎల్లారెడ్డిలోని అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్లూర్ ఎల్లారెడ్డి పీఏసీఎస్ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, వార్డు మెంబర్ మోసర్ల శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడారు. బాలింతలు శిశువు పట్ల అపోహలు పెట్టుకోకుండా కడుపునిండా బిడ్డలకు పాలు ఇవ్వాలన్నారు. పిల్లల పట్ల బాలింతలు ఎప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఏమైనా సమస్యలు తలెత్తితే వైద్యారోగ్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ పద్మ, ఏఎన్‌ఎం స్వరూప రాణి, ఆశావర్కర్లు, అంగన్వాడీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

గర్భిణులకు బాలామృతం అందజేత..

రెంజల్ : మండలంలోని తాడ్‌బిలోలి, మౌలాలి తాండ గ్రామాలలో గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల వారోత్సవంలో భాగంగా బాలామృతాన్ని ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన గంటలోపు పిల్లలకు ముర్రుపాలు తాగించాలని ఆమె సూచించారు. గర్భిణీ బాలింత మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని, స్వయంగా తమ పెరట్లో ఆకుకూరలు, కాయగూరలు, సేంద్రియ ఎరువులతో నాటుకోవాలన్నారు. ఆకుకూరల్లో పోషక పదార్థాలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత బాబు నాయక్, అంగన్వాడీ కార్యకర్తలు అరుణ, రాజమణి, గ్రామ కార్యదర్శి రజిని తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు..

బోధన్ : మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ద్వారా ఆగస్టు ఒకటవ తేదీ నుంచి నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలు శనివారం 5వ రోజు బోధన్, సాలూర మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లి పాలపై, ముర్రుపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బాలింతలకు ఉచితంగా పౌష్టికాహారం అందిస్తారని దానిని అందరు సద్వినియోగం చేసుకోవాలని సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు గంగావేణీ, గోపిలక్ష్మి, సౌజన్య, అంగన్వాడీ కార్యకర్తలు లావణ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలపై అవగాహన..

బోధన్ టౌన్ : పట్టణంలోని గోశాల అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సిబ్బంది గర్భిణులకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. తల్లిపాలను తప్పనిసరిగా పిల్లలకు తాగించాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అబ్దుల్లా, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధిక, అంగన్వాడీలు పుష్పలత, శ్యామల, లక్ష్మీ, శివకుమారి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వర్ని(చందూర్) : మండలంలోని కరేగాం తండా గ్రామంలో అంగన్వాడీ సెంటర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాలపై అవగాహనా సదస్సును సూపర్‌వైజర్ మమత ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు తల్లిపాలు బలమైనవని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ తాండా గ్రామంలో అన్నప్రాసన..

జుక్కల్ : మండలంలోని మహ్మదాబాద్ తాండా, మహమ్మదాబాద్ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ, తల్లిపాల వారోత్సవాలు, శాంతా ఆధ్వర్యంలో అన్నప్రాసన, అక్షరభ్యాసం నిర్వహించామని టీచర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ, శాంతా మాట్లాడుతూ.. పిల్లలకు పౌష్టికాహారం ఎంతో ప్రాముఖ్యమైనదని అన్నారు. శిశువు గర్భంలో ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణులు తాజా కూరగాయలు, పాలు, పెరుగు, గుడ్డు, తాజా పండ్లు తీసుకోవాలని సూచించారు. రక్తహీన సమస్యలున్న వారు బెల్లం, పల్లి పలుకులు నిత్యం తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారానికి సంబంధించిన వివిధ రకాల పదార్థాలను ప్రదర్శించారు. చిన్న పిల్లలకు తల్లిపాలు శ్రేష్టమైనవని తెలిపారు. అక్షరభ్యాసం, అన్నప్రాసన, సూపర్‌వైజర్ చేతుల మీదుగా చేపట్టారు. అంతకుముందు మహమ్మదాబాద్ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కరుణ, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ, శాంతా, గర్భిణులు, బాలింతలు, తాండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



సదాశివనగర్‌లో అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు



రెంజల్‌లో గర్భిణులకు బాలామృతం అందజేత



జుక్కల్‌లో ర్యాలీ..

ఇండ్లస్థలాలను పరిశీలించిన ఆర్డీవో రాజాగౌడ్

నవతెలంగాణ-కోటగిరి

ఉమ్మడి మండలంలో ఇండ్ల స్థలాలను బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ శనివారం పరిశీలించారు. 59 జీవో ప్రకారం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్దిదారుల ఇండ్లస్థలాలను పరిశీలించారు. వారి వెంట పొతంగల్ తహసీల్దార్ విజయలక్ష్మి, కోటగిరి ఆర్ఐ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ ఎస్సైని సన్మానించిన సర్పంచులు

నవతెలంగాణ-జుక్కల్



ఎస్సైని సన్మానించిన సర్పంచులు

నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణను మండలంలోని నాగల్‌గావ్, బస్వాపూర్, జీపీల సర్పంచులతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు చిన్నఎడ్గి, లొంగన్ గ్రామాల ప్రజాప్రతినిధులు శనివారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచులు నాగల్‌గావ్ కపిల్ పటేల్, బస్వాపూర్ రవిపటేల్, బీఆర్‌ఎస్ నాయకులు చిన్నఎడ్గి శివాజీపటేల్, లొంగన్ సదు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలకు స్పందన



గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-పిట్లం

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలకు స్పందన లభించినట్లు వైస్ ఎంపీపీ లచ్చిరెడ్డి సర్పంచ్ బోయిని రమేష్ తెలిపారు. శనివారం మండలంలోని చిల్లరి గ్రామంలో జాతీయ పశు వ్యాధుల కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీ కాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 86 గేదెలకు, 38 ఆవులకు గాలికుంటు నివారణ టీకాలతో పాటు నట్టాల నివారణ మందులు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి సంతోష్, గోపాలమిత్ర అహ్మద్, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు సహకరించాలి



ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై సాయికుమార్ తెలిపారు. శనివారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎస్సై సాయికుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు సాయిరెడ్డి, పెద్ద మల్లారెడ్డి సొసైటీ చైర్మెన్ రాజాగౌడ్, నాయకులున్నారు.

ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-కోటగిరి



ఎస్సైని సన్మానిస్తున్న పలువురు

ఉమ్మడి మండలంలోని జల్లిపల్లి, ఆభాది గ్రామానికి చెందిన అమన్ యూత్ అధ్యక్షుడు ఆరీఫ్ ఆధర్వంలో యూత్ సభ్యులు శనివారం నూతనంగా వచ్చిన ఎస్ఐ సందీప్‌ను కలిసి అభినందనలు తెలిపారు. గ్రామంలోని పరిస్థితులు వివరించారు. ఎస్సై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎస్ఐ తెలిపారు. ఎస్ఐను కలిసిన వారిలో మతీన్, రసూల్, అప్సర్, యూసుఫ్ తదితరులున్నారు.

బస్‌పాస్‌లు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భిక్కనూర్

వికలాంగులకు రాయితీపై అందిస్తున్న ఆర్టీసీ బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారి బుచ్చిరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కాచాపూర్ గ్రామంలో వికలాంగులకు రాయితీ బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50 శాతం రాయితీపై ఎక్కడికైనా వికలాంగులు ప్రయాణించవచ్చని, ఈ అవకాశాన్ని ఆర్టీసీ సంస్థ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి వికలాంగులకు బస్‌పాస్‌లను అందించనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పద్మాజివాడి వైన్స్ గౌడ్స్‌కు రిజర్వుడు

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌లో రెండు వైన్స్‌లున్నాయి. మండలంలోని పద్మాజివాడి వైన్స్ గౌడ్స్‌కు రిజర్వుడు అయినట్లు ఇన్‌చార్జీ ఆబ్కారీ ఎస్సై విక్రమ్ శనివారం తెలిపారు. సదాశివనగర్ వైన్స్ జనరల్‌కు రిజర్వు అయినట్టు వివరించారు. అయితే జిల్లాలోని టెండర్‌లో పాల్గొనేవారు పద్మాజివాడి వైన్స్‌పైనే అందరిచూపు ఉంది. ఈ వైన్స్‌లో ఎక్కువగా మద్యం అమ్మకాలు జరుగుతున్న నేపథ్యంలో అందరి చూపు ఈ వైన్స్‌పైనే ఉన్నట్టు సమాచారం.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-దోమకొండ



ఆర్థికసాయం అందజేత

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త షాదుల్లా గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా రూ.5వేల బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు అనంతరెడ్డి, సీనియర్ బట్టు రాములు, బాలరాజు, మహమ్మద్, రాములు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనా సదస్సు



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి, లక్ష్మి నర్సయ్య ఆదేశాల బోధన్ పట్టణంలోని కోర్టు కార్యాలయంలో చట్టాలపై అవగాహన సదస్సును శని వారం నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదిరాల రాణి, డాక్టర్ పల్నాటి సమ్మయ్య, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చట్టాలపై అవగాహన కల్పించారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదిరాల రాణి నేర పరిశోధనకు సంబంధించిన కీలకమైన అంశాలను వివరించారు. డాక్టర్ పల్నాటి సమ్మయ్య అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సెషన్స్ కేసుల నందు సాక్ష్యాధారాల సేకరణపై వివరించారు. కార్యక్రమంలో బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్, బోధన్ డివిజన్ సీఐలు జేయేష్‌రెడ్డి, శ్రీనివాస్ రాజు, ఎస్సైలు పీటర్, నారాయణసింగ్, సందీప్, నీరేష్, రామారావు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ సంఘం సాలుర మండలాధ్యక్షులుగా విట్టల్

నవతెలంగాణ-బోధన్



నూతనంగా ఎన్నికైన వారికి సన్మానం

సాలూర మండల నూతన నాయి బ్రాహ్మణ కమిటీని సాలూర మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయంలో శనివారం ఎన్నుకు న్నారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కమిటీ ప్రతినిధుల సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. సాలూర మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా మంగలి విట్టల్, ఉపాధ్యక్షులుగా జి.సాయిలు, ప్రధాన కార్యదర్శిగా ఎ.నగేష్, సహాయ కార్యదర్శిగా ఎం.చంద్రకాంత్, కోశాధికారిగా ఎం.సాయిలు, గౌరవ అధ్యక్షులుగా గురునాథంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్న మండల నాయి బ్రాహ్మణ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి సంఘ సభ్యుల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయి బ్రాహ్మణ ప్రతినిధులు హనుమండ్లు, సాయిలు, కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలపై అవగాహన

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

సాధన సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలో గల ప్రభుత్వ ఎస్టీ బాలికల పాఠశాలలో, కైలాష్ సత్యార్థి చైల్డ్రెన్స్ ఫౌండేషన్ సహాయంతో చేపడుతున్న ఆక్సెస్ టు జస్టిస్ ఫర్ అల్ ప్రోగ్రాం గురించి శనివారం కమ్యూనిటీ సోషల్ మోబిలైజర్ రేఖ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, బాలల అక్రమ రవాణా జరిగినట్టు తెలిసినా, చూసినా ఎక్కడైనా కనపడినా సాధన సంస్థ ప్రతినిధులకు అలాగే సంబంధిత అధికారులకు తెలపాలని, అలాగే పిల్లలపై లైంగిక వేధింపులు, బాల కార్మికులు, బాల్య వివాహాలు, చదువు మానేసిన పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, ఇంటి నుంచి పారిపోయిన పిల్లల కనబడితే సాధన సంస్థ ప్రతినిధులను సంప్రదించాలని వివరించారు. పిల్లలకి ఎటువంటి సమస్యలున్నా బాచ్పన్ బచావో ఆందోళన్ హెల్ప్ లైన్ 18001027222 టోల్ ఫ్రీ నెంబర్‌తో పాటు చైల్డ్ లైన్ 1098కు, సాధన సంస్థను కూడా సంప్రదించాలని విద్యార్థులకి తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సాధన సంస్థ కమ్యూనిటీ సోషల్ మోబిలైజర్ రేఖ, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గడపగడపకూ కాంగ్రెస్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి హత్ సే హత్ జోడోలో భాగంగా ప్రతి ఇంటికి శనివారం తిరిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలపై అవగహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి తహసీల్దార్‌గా మోతిసింగ్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-ఎడపల్లి

మండల నూతన తహసీల్దార్‌గా కె.మోతిసింగ్ బాధ్యతలు చేపట్టారు. మండలంలో పనిచేసిన తహసీల్దార్ ఆకుల శేఖర్ జగిత్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కామారెడ్డి జిల్లా ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓగా పనిచేసిన కె.మోతీసింగ్ ఎడపల్లి మండలానికి తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. డిప్యూటీ తహసీల్దార్ నారాయణ, ఆఫీసు సిబ్బంది, మండల వీఆర్‌ఏలు తహసీల్దార్ మోతిసింగ్‌కు పూలబొకే అందజేసి ఆయనకు ఘన స్వాగతం పలికారు.



నూతన తహసీల్దార్‌కు స్వాగతం పలుకుతున్న పలువురు

అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి..

ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సహకారంతోపాటు మండల ప్రజాప్రతినిధుల కృషి వారి సహకారంతో ఎడపల్లి మండలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో భూ సమస్యల పరిష్కారానికి గాని ఇతరత్రా ఏదైనా భూములకు సంబంధించిన సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

యువకులకు 30వేల క్రికెట్ కిట్ అందజేత

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలో హెడ్మాస్టర్ సీతయ్య జన్మదినం సందర్భంగా 30వేలు విలువచేసే క్రికెట్ కిట్ క్రీడా సామగ్రిని క్రీడాకారులకు, యువకులకు ఆయన చేతుల మీదుగా శనివారం అందజేశారు. అనంతరం హెడ్మాస్టర్ సీతయ్య మాట్లాడుతూ.. యువకులు, క్రీడాకారులు క్రీడలు ఆడడం వల్ల తమ దేహధారుడ్యం పెంపొందించుకోవడంతో పాటు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మంచి క్రీడా ప్రదర్శన చేసి రాష్ట్రస్థాయిలో గెలుపొంది తమ తల్లిదండ్రుల పేర్లను గ్రామం పేరును నిలబెట్టాలని క్రీడాకారులకు యువకులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న డయాలసిస్ పేషెంట్లకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డయాలసిస్ పేషెంట్లు తొందరగా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసుకోవాలని, జంక్ ఫుడ్‌లకు, ఫాస్ట్ ఫుడ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఆరిఫ్, బచ్చన్, సాయిలు, తదితరులున్నారు.



క్రికెట్ కిట్ అందజేస్తున్న సీతయ్య

ఏషియన్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 29 నుండి సెప్టెంబర్ 02 వరకు సిటీ, ఫిజియన్ ప్రావైన్స్ చైనా దేశంలోలి జరగనున్న జూనియర్ (అండర్-18) ఏషియన్ మహిళల సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లా క్రీడాకారులు లకావత్ రాణిలి (సాంఘిక సంక్షేమ కళాశాల సుద్దపల్లి), అజ్మీర ఇందు (సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల ఆర్మూర్) ఎంపికైనట్లు సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ జనరల్ ఎల్‌ఆర్ మోరియా నుండి ఉత్తర్వులు అందినట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ శనివారం తెలిపారు, 2016 నుండి ఇప్పటివరకు వివిధ కేటగిరీలో లకావత్ రాణి 16 సార్లు జాతీయ పోటీలలో పాల్గొన్నారు. .2016 నుండి 22 సార్లు జాతీయ పోటీలలో పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 10 నుండి 16 వరకు చీమన్‌బాగ్ స్టేడియం ఇండోర్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరిగే శిక్షణ శిబిరంలో పాల్గొంటారన్నారు. ధర్మారంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తొర్లికొండకు చెందిన రిటైర్డ్ డి.ఎస్.పి గట్టుమీది మైపాల్ రెడ్డి (అమెరికా) భారత జట్టులో ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులకు 55వేల రూపాయల విలువ గల ఈస్టన్ కంపెనీ మైనస్ -10 (33 ఇంచ్) సాఫ్ట్ బాల్ స్లగ్గర్‌ని బహుమతిగా అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014 నుండి ఇప్పటివరకు 15 మంది క్రీడాకారులు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. చైనాలో జరిగే జూనియర్ ఏషియన్ సాఫ్ట్ బాల్ పోటీలలో భారత జట్టును ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేయాలన్నారు. భారత సాఫ్ట్ బాల్ జూనియర్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎల్. రాణి, ఇందును జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ బద్దం లింగారెడ్డి, రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే శోభన్ బాబు, కోశాధికారి అభిషేక్ గౌడ్, ఇండియా కోచ్ డాక్టర్ కృష్ణ, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బి మల్లేష్ గౌడ్, జిల్లా సాంఘిక సంక్షేమ పాఠశాలల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ రెడ్డి, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు అభినందించారు.



బహుమతిగా ఇచ్చిన సాఫ్ట్‌బాల్ స్లగ్గర్

ఆర్థిక సహాయం చెక్కు పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన రామ్‌సింగ్‌కు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కును పంపిణీ చేశారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారా రామ్ సింగ్ ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నాడు. రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కృషితో ప్రభుత్వం రామ్‌సింగ్‌కు రూ.30వేల ఆర్థిక సహాయం చెక్కును మంజూరు చేసింది. ఆ చెక్కును శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల పద్యం చిన్నారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారునికి అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవారి మురళి, ఎంపీటీసీ సభ్యుడు పిప్పెర అనిల్, నాయకులు పూట్నూర్ రవి, సామ నరేష్, మేదారం భూమన్న, అశ్వపతి, తదితరులు పాల్గొన్నారు.



రామ్‌సింగ్‌కు ఆర్థిక సహాయం చెక్కు పంపిణీ

కేసుల విచారణపై అవగాహన

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ డివిజన్ పోలీస్, అటవీ శాఖ అధికారులకు శిక్షణ తరగతులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. కేసుల పంచనామా, చార్జిషీట్, రిమాండ్ రిపోర్టులు కోర్టులో దాఖలు చేయు విధానం గురించి నిజామాబాద్ ప్రాసిక్యూటర్ యం.డి. రహీమొద్దీన్, భూసారపు రాజేష్ గౌడ్ కేసుల విచారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలుకువలు, విచారణ సమయంలో సాక్షులను ప్రవేశపెట్టే విధానాన్ని, బాల నేరస్తుల విచారణ సేకరించే విధానంను వారు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ లక్ష్మీనర్సయ్య, నిజామాబాద్ డివిజన్ పోలీసు అధికారులు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.



కేసుల విచారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యార్థులకు వైద్య పరీక్షలు కోసం వైద్య శిబిరాలను నిర్వహించాలని పిడిఎస్యు నాయకులు కోరారు. పిడిఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ యాదిరెడ్డికి శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం నరేందర్, కర్క గణేష్ మాట్లాడుతూ.. వాతావరణంలో వచ్చిన పెను మార్పుల కారణంగా కళ్లకలక, ఇతర అనారోగ్య సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పతున్నారన్నారు. గురుకుల, మోడల్, కేజీబీవీ, వసతి గృహాల్లో ఏఎన్ఎంలను నియమించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అషుర్, జిల్లా నాయకులు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టు పట్ల తీవ్ర ఖండన

నవతెలంగాణ-ఆర్మూర్

హైదరాబాదులో పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న పిడిఎస్‌యూ నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు శనివారం తెలిపారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిన్న పాలకుర్తిలో (పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంప్ ఆఫీస్) వంటావార్పుకు వెళ్లిన గ్రామపంచాయతీ కార్మికులను, ఇవాళ హైదరాబాదులో చలోఅసెంబ్లీకి వెళ్లిన పీడీఎస్‌యూ నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించాలని ప్రజాస్వామికవాదులను దాసు కోరారు.

బిడ్డకు తల్లిపాలతో అనేక పోషకాలు

- పర్యవేక్షకురాలు సవిత



సమవేశంలో మాట్లాడుతున్న సవిత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బిడ్డకు తల్లిపాలతో అనేక పోషకాలు అందుతాయని కొన సముందర్ సెక్టార్ పర్యవేక్షకురాలు సవిత అన్నారు. శనివారం మండలంలోని బషీరాబాద్ గ్రామంలో భీంగల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ టీచర్లు ఘనంగా నిర్వహించారు. బిడ్డ పుట్టిన గంటలోపే తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలన్నారు. దీంతో రోగ నిరోధక శక్తి అమితంగా పెరుగుతుందన్నారు. గర్భం దాల్చిన నుండి పోషకాహారం తీసుకోవడం వల్ల కడుపులోని బిడ్డకు బలం, ఆరోగ్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల, సువర్ణ, పద్మ అరుణమాల, ప్రణవ, ఆశ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ కోసం అసెంబ్లీలో ప్రస్తావన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలకు చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదారి కిషోర్ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ద్వారా అసెంబ్లీలో ప్రభుత్వానికి విన్నవించారని తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షులు వి.దత్తహరి శనివారం తెలిపారు. తమ ప్రస్తావన తెచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మూడు రోజుల క్రితం హైదరాబాద్‌లో క్యాబినెట్ మంత్రులను ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలిసి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరినట్లు ఆయన తెలిపారు. దీంట్లో కీలక భూమిక పోషించినట్లు బోయిన్పల్లి వినోద్ కుమార్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బాల్క సుమన్, దయాకర్ రెడ్డి, దయాకర్ రావు, జగదీశ్వర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల రెగ్యులరైజ్ విషయం ప్రభుత్వ దృష్టిలో ఉందని చెప్పారని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ రెగ్యులరైజ్ చేసే విధంగా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు గంగా కిషన్, నాగేశ్వరరావు, డాక్టర్ జలంధర్, బీఆర్ నేత, డాక్టర్ స్వామి రావు, డాక్టర్ జోష్న, డాక్టర్ అపర్ణ, డాక్టర్ శరత్, డాక్టర్ మోహన్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ సందీప్, డాక్టర్ నరసింహులు, డాక్టర్ గంగాధర్, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ సురేష్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ దాదన్నగారి విఠల్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని జిల్లా పరిషత్ చైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు అన్నారు. ఇతరులకు సేవ చేయ డంలో ఆత్మసంతృప్తి,ఆనందం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం రాత్రి నిజామాబాదు నగరంలోని సందీప్ గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి విఠల్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. లయన్స్ లాంటి స్వచ్ఛంద సంస్థలు సేవాభావంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని కొనియాడారు..ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలు తోడవుతున్నాయన్నారు.. స్వచ్ఛంద సంస్థలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జిల్కార్ విజయానంద్, చింతల గంగాదాస్ తదితర కార్యవర్గంతో లయన్స్ ఏరియా కో-ఆర్డినేటర్ పి.లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్లు పి.బసవేశ్వర రావు,డి.పెంటయ్య,ప్రోగ్రామ్ చైర్మెన్ కరిపె రవీందర్,పర్మినెంట్ ప్రాజెక్ట్ కార్యదర్శి డి.యాదగిరి, లయన్స్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస రావు, కోశాధికారి కొడాలి కిషోర్, రీజియన్ చైర్మెన్ శంకర్, జోన్ చైర్మెన్ రమేష్ బాబు,లయన్స్ ప్రతినిధులు సూర్యనారాయణ, ఉండవల్లి శివాజీ, ద్వారకాదాస్ అగర్వాల్, నాగేశ్వరరావు, సూర్యభగవాన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ అందజేత

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ గ్రామానికి చెందిన వెల్మ ప్రసాద్‌కు రూ.12వేల సీఎంరిలీఫ్ చెక్కును ఎంపీపీ కుంచాల విమల రాజు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్ ఉప సర్పంచ్ భూమేశ్వర్, బ్రాహ్మణపల్లి సొసైటీ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు రాజమల్లు, బీఆర్ఎస్ పార్టీ సభ్యులు దేవుమల్లయ్య పాల్గొన్నారు.

తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

వాతావరణంలో వచ్చిన పెను మార్పులు వల్ల ప్రజలకు కళ్ళ కలక, వైరల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరుతూ డిచ్ పల్లి మండల వైద్య అధికారికి సిపిఐఎంఎల్ ప్రజా పంథా డిచ్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల సంయుక్త కార్యదర్శి మురళి మాట్లాడుతూ.. తక్షణమే అధికారులు స్పందించి గ్రామాలలో వైద్య శిబిరాల ఏర్పాటుచేసి మందులు పంపిణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మోహన్, సాగర్, గణేష్, ప్రసాద్, ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి : టీడీపీ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పి కెసిఆర్‌ను ఇంటికి సాగనంపాలని టీడీపీ అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం శనివారం 14 డివిజన్ ఎన్నారై కాలనీ, సనత్ నగర్, అర్సపల్లి ప్రాంతంలో నిర్వహించారు.కార్యక్రమంలో కల్లెడ గంగాధర్, షేక్ అహ్మద్, శంకర్ ముదిరాజ్, నవతే నర్సయ్య అశోక్ అర్సపాల్లి, హరీష్, సాయిలు, కలిం, ఇమ్రాన్ చౌష్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన

- టిఎస్‌ఆర్టిసి చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాలలో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల సమస్యలపై సభలో టిఎస్‌ఆర్టిసి చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సభా దృష్టికి తీసుకొచ్చారు.గత 25 రోజుల నుండి పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారని వారి సమ్మె న్యాయమైందన్నారు. 1981లో సిరికొండ మండలంలోని చీమన్‌పల్లి సర్పంచ్‌గా చేసినప్పుడు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల జీతభత్యాలు 50, రూపాయల నుండి 100 రూపాయలు చెల్లిం చేవారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసు చేసుకొని పంచాయతీ పారిశుధ్య కార్మికులకు 9,500 పెంచడం జరిగిందని చెప్పారు. రాష్ట్రంలో పల్లె ప్రగతిలో భాగంగా తడి, పొడి చెత్త వేరు చేస్తూ డంపింగ్ యార్డుల వద్ద చెత్తను వేయడానికి కార్మికులు చాలా కష్టపడుతున్నారని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో రెండు గ్రామాలు జాతీయ అవార్డులు పొందడం ఆనందంగా ఉందని, దానివెనుక కార్మికుల కష్టం కూడా ఉందని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ ఇన్సూరెన్స్ కల్పించి జీతాలు పెంచాలని కార్మికుల పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. టీఎస్‌ఆర్టిసి చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ విజ్ఞప్తి మేరకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సానుకూలంగా స్పందించి సమస్యను నోట్ చేసుకోవడం జరిగిందని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.



మాట్లాడుతున్న బాజిరెడ్డి

కమిషనర్‌ను మర్యాదపూర్వకంగ కలిసిన సిఐటియు నాయకులు

- డ్రైవర్ల వేతనాల కోత విధించటంపై వినతిపత్రం

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మల్యాల గోవర్ధన్, డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులతో కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ మంద మకరందని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మేడే కానుకగా పారిశుధ్య కార్మికులకు వెయ్యి రూపాయల వేతనాన్ని పెంచి అమలు చేస్తుందన్నారు. కానీ డ్రైవర్లకు చెల్లించిన 2000 వేతనాన్ని తిరిగి మళ్లీ రికవరీ చేసుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బడ్జెట్ సాకు చూపి నోటికందిన అన్నాన్ని గుంజుకునే చర్యలకు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం, అధికారులు వ్యవహరించడం దారుణం అన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో పెరిగిన వెయ్యి రూపాయలు అందిస్తున్నప్పటికీ నిజామాబాద్ నగర పాలక సంస్థలో కోతలు విధించడం అన్యాయమని అన్నారు. కోత విధించిన వేతనాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు చంద్రసింహ, కార్యదర్శి భూపతి డ్రైవర్స్ యూనియన్ నాయకులు లక్ష్మణ్, వినోద్, వెంకటేష్, మారుతి, నరేష్, నవీన్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌ను కలసిన సిఐటియు నాయకులు

సంబ్బండవర్గాల సమస్యలపై రాజ్‌భవన్ ముట్టడి చేయలే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీఆర్ఎస్ సంబాండవర్గాల సమస్యలపై ఎప్పుడు రాజ్ భవన్ ముట్టడి చేయలేదని, ఇప్పుడు ఆర్టీసీ కార్మికుల మెప్పుకోసమే రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసిన సంబండ వర్గాల ప్రజలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఏనాడూ బీఆర్ఎస్ రాజ్ భవన్ ముట్టడి చేయలేదని అన్నారు. అటువంటిది నేడు బీఆర్ఎస్‌కు సంబంధించిన ఆర్టీసీ కార్మిక సంఘం తరపున రాజ్ భవన్ ముట్టడి చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. శుక్రవారం రోజున అసెంబ్లీలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం బిల్లు తీర్మానం చేసి రాజ్ భవన్ కు పంపిన ఒక గంట సమయంలోపే గవర్నర్ సంతకం పెట్టడం లేదని రాజ్ భవన్ ముట్టడిస్తామని నిర్ణయం చేశారంటే ఆర్టీసీ సంస్థపై, ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై బీఆర్ఎస్‌కు ఎంతో చిత్తశుద్ధి ఉన్నట్లో అని, ఇది నటన అని ప్రజలకు, కార్మిక వర్గానికి అర్థమవుతుందని అన్నారు. బీఆర్ఎస్ ఆర్టిసి ఉద్యోగుల విలీనం కోరుకుంటే తొమ్మిదినర సంవత్సరాలుగా ఎందుకు రాజ్ భవన్‌కు బిల్లు పంపలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు పది జిల్లాలుగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయించి కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకున్నా 33 జిల్లాల్లో పాలన కొనసాగింపు జరుగుతున్నది కదా...? మరి ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో ఎందుకు జాప్యం జరుగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రశ్నిస్తున్నామన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ కి తీర్మానం చేసి పంపిన 4 బిల్లులు పంచాయతీరాజ్, మున్సిపల్ బిల్లు, ఉద్యోగుల వయసు సంబంధించిన బిల్లు, ప్రైవేటు యూనివర్సిటీ బిల్లులపై గవర్నర్ ఆమోదం తెలుపకపోయినా ఎందుకు రాజ్ భవన్ ముట్టడి చేయలేదని కెసిఆర్‌ని ప్రశ్నిస్తున్నామని అన్నారు. ఆర్టీసీ సంస్థ రక్షణకై ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతున్న ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్,ఇతర కార్మిక సంఘాలకు ఎక్కడ మంచి పేరు దక్కుతుందో అని బిఆర్ఎస్ ఆర్టీసీ కార్మిక సంఘం తరపున రాజ్ భవన్ ముట్టడి చేస్తున్నారని అన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు ఏ.విటల్ గౌడ్, పి.రంజిత్ కుమార్, హనుమాన్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పి.సుధాకర్

ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

- అనుమతి లేని కిడ్స్ స్కూల్స్‌పై డీఈఓ చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల దోపిడీని అరికట్టాలని అనుమతి లేకుండా నడుస్తున్న కిడ్స్ స్కూల్‌పై జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నగర ఆఫీస్ బేరర్ల సమావేశం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వాగ్మరే విశాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశ:ఓ ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ.. ప్రవేట్ పాఠశాలలో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. డీఈవో వెంటనే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను సందర్శించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో పాఠశాలలు ఫీజుల స్ట్రక్చర్ గాని , పేరెంట్స్ మీటింగ్ గాని నిర్వహించడం లేదని అన్నారు. సరైన గ్రౌండ్స్ కానీ ఆట వస్తువులు గాని లేవని తెలిపారు. నగరర కార్యదర్శి పి మహే ష్ మాట్లాడు తూ పర్మిషన్ లేని కిడ్స్ పాఠశాలలపై చర్యలు తీసు కోవాలని అన్నారు. అనుమతి లేని పాఠశాలలో పుట్టగొ డుగు ల పుట్టుకొస్తున్నాయని వాటిపై డిఇఓ మౌనం వీడాలని, తోక పేర్లతో పేద విద్యార్థి తల్లిదండ్రులను ఇబ్బందులు గురి చేయడం సరైంది కాదని వాపోయారు. కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు విశాల్ మహేష్ నగర్ ఆఫీస్ బేరర్స్ దీపిక గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



ప్రైవేట్ స్కూల్స్ చేస్తున్న ఫీజల దోపిడీపై మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పట్టణ అభివృద్ధికి 30 కోట్లు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణాభివృద్ధికి రూ.30కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి పలు సందర్భాల్లో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి మునిసిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసిన సంగతి విదితమే. వీలైనంత త్వరగా నిధులను మంజూరు చేస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు రూ.30కోట్లను మంజూరు చేశారు. ఇదిలావుండగా ఈ నిధులతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు కూడా సిద్ధమయ్యాయి. ముఖ్యంగా పట్టణంలోని గుండ్ల చెరువు, మల్లారెడ్డి చెరువు, పెర్కిట్ చెరువులను మినీ ట్యాంక్ బండ్ లుగా అభివృద్ధి చేయనున్నారు. అలాగే ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాల ని నిర్ణయించారు. నిధు ల మంజూరుపై ఎమ్మెల్యే జీవన్ రెడ్డి స్పందిస్తూ మంత్రి కేటీఆర్ చొరవతోనే రూ. 30కోట్ల నిధులు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులతో పట్టణాన్ని తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్‌ని కలిసి ధన్యవాదాలు తెలిపారు.



పాఠశాలకు డ్యూయల్ బెంచీల అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అత్వంగ్ టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇందల్‌వాయి మండలంలోని గన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ కింద 30 బెంచీలను అందజేసినట్లు మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు డ్యూయల్ బెంచీ లను అందజేయడం అభినందనీమని తెలి పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వీరలక్ష్మి, పాఠశాల సిబ్బంది, సిఆర్పి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ కింద 30 బెంచీలు అందజేత

2లక్షల ఎల్వోసి అందజేత

నవతెలంగాణ-వేల్పూర్

మండలంలోని పడగల్ గ్రామానికి చెందిన కె.మల్లారెడ్డి పెరాలసిస్ తో అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స కోసం చేరారు. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మెరుగైన చికిత్స కొరకు 2 లక్షల రూపాయల ఎల్వోసి మంజూరు చేయించి, ఎల్ఓసి కాపీ ని వారి కుటుంబ సభ్యులకు మంత్రి శనివారం హైదరాబాద్‌లో అందజేశారు.



ఎల్వోసి అందజేస్తున్న మంత్రి

అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ

- నుడా సమావేశంలో చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ను డా కార్యాలయంలో చైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నుడా బోర్డు సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో నుడా వైస్ చైర్మన్ మంద మకరందు ఐఏఎస్, సిపిఓ శ్యామ్ కుమార్, జెపిఓ ప్రవీణ్, డిప్యూటీ ఈఈ ముస్తాక్, ఏఈ శంకర్ నుడా అడ్వైసరి మెంబర్లు కూరపాటి రమేష్ , యం. సంతోష్, అక్తర్, రాజేంద్ర ప్రసాద్, మల్లేష్ గుప్త, అంబాదాస్, శ్రీహరి నాయక్, రాజేశ్వర్ పాల్గొన్నారు. సమావేశంలో నుడా ద్వారా చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గురించి చర్చించారు. నుడా చైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నుడాద్వారా 8 మండలాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని, మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

నల్లబ్యాడ్జీలతో నిరసన

పాలకుర్తిలో కార్మికుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న కార్మికులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గ్రామపంచాయతీ, ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని నెల రోజుల నుండి సమ్మె చేస్తూ ఉంటే నిర్లక్ష్యంగా ఉన్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 4న పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు క్యాంప్ ఆఫీస్‌వద్ద వంటావార్పు కార్యక్రమానికి వస్తున్న పంచాయతీ ఉద్యోగ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు దాసు తెలిపారు. అక్రమ అరెస్టులకు నిరసనగా మండల కేంద్రంల నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పంచాయతీ ఉద్యోగ కార్మికుల వేతనాలను వెంటనే పెంచుతూ రాష్ట్ర శాసనసభ తీర్మానం చేయాలని దాసు డిమాండ్ చేశారు. నిరసనలో మండల జేఏసీ అధ్యక్ష, కార్యదర్శులు సవీన్, భానుచందర్, ఏఐకేఎంఎస్ నాయకులు నాయకపోడు సాయన్న, పంచాయతీ మండల నాయకులు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమ్యూనిటీ వైస్ ప్రెసిడెంట్‌గా సింగారం రాజు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

టీఎస్ఆర్టిసి చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు బాజిరెడ్డి జగన్మోహన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ మండల బీసీ కమ్యూనిటీ వైస్ ప్రెసిడెంట్‌గా సింగారం రాజుని నియమించినట్టు తెలిపారు. నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు మీసాల మధుకర్ రావు, జెడ్పిటిసి సుమలత గోపాల్ రెడ్డి, రూరల్ కేసీఆర్ దళ్ కన్వీనర్ దేవేందర్, నిజామాబాద్ మండల్ వైస్ ప్రెసిడెంట్ రాజారెడ్డి, నిజామాబాద్ బీఆర్ఎస్వి రూరల్ విజయ్, సర్పంచ్ వనిత సుభాష్, గ్రామ అధ్యక్షుడు చిన్ను, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం ఓఎస్డీని కలిసిన ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి ఓఎస్డీ, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌ను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలువెరి దాస్ అధ్వర్యంలో మర్యాద పూర్వకంగా శనివారం కలిసి ఘనంగా సన్మానించారు. దేశపతి శ్రీనివాస్ కుఎమ్మెల్సీ పదవి వచ్చిన తర్వాత కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు చిలువేరి దాస్, ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, ఎస్సీ సెల్ నిజామాబాద్ రూరల్ కన్వీనర్ పాశం కుమార్, సీనియర్ నాయకులు అరటి రఘు, ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్ తదితరులు ఉన్నారు.